

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి - 6లో▸

విద్యారంగంలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.



16 నుంచి మణుగూరు-బెల్గావి రైలు ప్రారంభం

మణుగూరు-బెల్గావి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 నుంచి పునఃప్రారంభం కానుంది. - 6లో▸

గరిష్టం/కనిష్టం 37.6^0 /23.5^0

వాతావరణం

జిల్లాలో ఉదయం వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండతో పాటు ఉక్కపోతగా ఉంటుంది. రాత్రివేళ మంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

విజయదశమి శుభాకాంక్షలు
కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్: జిల్లా ప్రజలకు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలు చాలా గొప్పవని, పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడే ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

16న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

మహబూబాబాద్ అర్బన్: కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో 2023–24 విద్యా సంవత్సరంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్ట్‌ల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 16న కలెక్టరేట్‌లో కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు పరిశీలించనున్నట్లు డీఈఓ రాజేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 15న 1:3 జాబితాను విద్యాశాఖ కార్యాలయంలో బోర్డుపై అంటిస్తారని, అందులో ఎంపికైన వారు మాత్రమే హాజరుకావాలన్నారు. ఒక స్పెషల్ ఆఫీసర్, 12 సీజీసీఆర్టీ, 13 సీఆర్టీ, 2 పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ గెజిటెడ్ అటెస్టెడ్ జిరాక్స్‌లతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

మందుబాబులకు అడ్డాగా పాఠశాల



నెల్లికుదురు: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాత శాల మందు బాబులకు అడ్డాగా మారింది. రాత్రిపూట మద్యం సేవించి సీసాలను పాత శాల వరండాలో పడేసి వెళ్లారు. కాగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తాటి చెట్టంత పొడవు..!



దోర్నకల్: సహజంగా తాటి చెట్లు ఎత్తుగా, ఈతచెట్లు ఎత్తు తక్కువగా ఉంటాయి. మండలంలోని తెల్లబండతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంటతండా శివారులో ఓ ఈతచెట్టు తాటి చెట్టంతా ఎత్తులో ఉండి స్థానికులను ఆకట్టుకుంటోంది. తండాకు చెందిన మాలోత్ సర్వాన్ వ్యవసాయ భూమిలో ఈతచెట్టు ఎత్తుగా పెరిగి తాటి చెట్టును పోలి ఉంది. వ్యవసాయ భూమిలో తమ తాతల కాలం నుంచి ఈత చెట్టు ఉందని, చాలా కాలంగా ఇదే ఎత్తులో ఉందని సర్వాన్ తెలిపాడు.

14న ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపికలు

వరంగల్ స్పోర్ట్స్: ఈనెల 14న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్–19 బాలుర రెజ్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డీవైఎస్‌ఓ గుగులోతు అశోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ జనన ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 15వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు పీఈటీ శ్యాంప్రసాద్‌ను 98492 10746 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

యాగ పూర్ణాహుతి



హన్మకొండ కల్చరల్ : వరంగల్ భద్రకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు ఉత్సవాల యాగ పూర్ణాహుతి నిర్వహించారు. శుక్రవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారి మూలమూర్తికి ఉదయం పూర్ణాభిషేకం, చతుస్థానార్చలు నిర్వహించి గజపూలమాలలతో అమ్మవారిని మహిషాసురమర్దినిగా శోభాయమానంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి సిద్ధిధాత్రిక్రమంలో పూజలు నిర్వహించారు. చతురస్తసేవ నిర్వహించారు. సాయంత్రం శుంభహా క్రమంలో అర్చన నిర్వహించి సర్వభూపాలసేవ నిర్వహించారు.

మంత్రివర్గ విస్తరణపై ఆశలు

- దసరా తర్వాత కేబినెట్ విస్తరించే అవకాశం
- నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ నాయకుల గురి
- ఎమ్మెల్సీ పదవి కోసం ముమ్మర ప్రయత్నాలు



సాక్షి, మహబూబాబాద్: దసరా పండుగ తర్వాత రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పంపకాలు, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికతోపాటు పార్టీ పదవుల్లో మార్పులు చేర్పులు ఉంటాయని కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా నుంచి పదవులు ఆశిస్తున్న నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది.

మంత్రి వర్గ విస్తరణపై..

రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ జరిగితే జిల్లాకు అమాత్య పదవి దక్కుతుందా అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ధనసరి సీతక్క, కొండా సురేఖ మంత్రి వర్గంలో ఉన్నారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి మంత్రి పదవి కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎస్టీ లంబాడ సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో ఈ సారి స్థానం ఉంటుందనే ప్రచారం. ఇదే జరిగితే నల్లగొండ జిల్లాలోని సీనియర్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వకపోతే జిల్లాకు చెందిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్‌కు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి నుంచి రేవంత్‌రెడ్డి వర్గంలో ఉంటున్న రాంచంద్రు నాయక్‌కు మంత్రి పదవి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆ పార్టీ ఓ సీనియర్ నాయకుడు అన్న మాటలు జిల్లాలో చర్చగా మారాయి.

ఎమ్మెల్సీ పదవిపై..

మానుకోట కాంగ్రెస్‌లో తనదైన ముద్ర వేసుకున్న మాజీ ఎమ్మెల్యే జెన్నారెడ్డి జనార్దన్ రెడ్డి తనయుడు భరత్‌చందర్‌రెడ్డిని ఈ సారి ఎమ్మెల్సీ పదవి వరిస్తుందని ప్రచారం జరుగుతోంది. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ గెలుపుకోసం కష్టపడ్డారు. అదేవిధంగా సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో ఉంటున్న ఆయనకు రిజర్వేషన్ కలిసి రాక మూడు విడతల్లో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఈ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలో మండలికి పంపించకపోవచ్చనే ప్రచారం కూడా ఉంది.

డీసీసీ, ఇతర నామినేటెడ్..

ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డికి ఎమ్మెల్సీ లేదా పీసీసీలో మంచి పదవి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఖాళీ అయ్యే జిల్లా అధ్యక్ష పదవికోసం జిల్లా వ్యాప్తంగా పలువురు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన వెన్నం శ్రీకాంత్ రెడ్డికి గతంలోనే నామినేటెడ్ పదవి వస్తుందని అందరూ ఊహించినా.. జాబితాలో పేరు రాలేదు. దీంతో ఇప్పుడు డీసీసీ అధ్యక్ష పదవి వస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఆయనకే పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అదేవిధంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఓ బీసీ నాయకుడు కూడా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. అలాగే రాష్ట్రంలోని పలు నామినేటెడ్ పదవుల కోసం పదుల సంఖ్యలో నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో కొందరికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మరికొందరికి ఎంపీ బలరాం నాయక్, ఇంకొందరికి మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు ఉన్నాయని ప్రచారం. పార్టీలో కీలక భూమిక పోషించే వారి మద్దతు ఉంటే పదవులకు కొదువలేదని, దసరా తర్వాత అదృష్టం ఎవరిని వరిస్తుందో.. దసరా రోజున చేసే ఆయుధ పూజ ద్వారా ఎవరికి మంచి జరుగుతుందో.. ఎవరిని అవమానాల పాలు చేస్తుందో వేచి చూడాల్సిందే.

సిద్ధిధాత్రి అలంకరణలో భ్రమరాంబిక



ఐనవోలు: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో భ్రమరాంబిక అమ్మవారు సిద్ధిధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఖడ్గమాల, నవ వర్ణ అర్చన, అలంకారము, శ్రీచక్రార్చన, నిత్యాహ్నికం, శ్రీ సూక్త పారాయణం, మహానివేదన, నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, ఆలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, వేద పండిట్ విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు భాను ప్రసాద్, నరేష్, మధు, ఆలయ ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు దసరా వేడుకలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



ముస్తాబవుతున్న దసరా వేడుకల ప్రాంగణం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లా కేంద్రంలోని హన్మంతునిగడ్డలో విజయదశమి ఉత్సవాలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని పాత బజారు హన్మంతునిగడ్డ శివాలయం వద్ద దసరా ఉత్సవాల కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు శుక్రవారం ఆ ప్రాంగణాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. శనివారం నిర్వహించే దసరా వేడుకల కోసం పూర్తి స్థాయిలో లైటింగ్, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సంబురాల్లో అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు పాల్గొనాలని, ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా బస్టాండ్ ప్రాంతం మీదుగా ముకుందా థియేటర్, బైపాస్ నుంచి ప్రజలు దసరా వేడుకలకు హాజరై శాంతియుతంగా సంబురాలు నిర్వహించాలని ఆయన కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, విలీన గ్రామాల్లో కూడా దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా..

విజయదశమి వేడుకల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో దసరా వేడుకలతో పాటు షమీ పూజకు ఏర్పాట్లు చేశారు. అలాగే జమ్మిచెట్టు దర్శనం, రావణవధ కార్యక్రమ ఏర్పాట్లు సైతం చేశారు.

పతకాలు సాధించిన పోలీసు ఉద్యోగులు



పోలీసు ఉద్యోగులను అభినందిస్తున్న ఎస్పీ

మహబూబాబాద్ రూరల్: వరంగల్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 3, 4వ తేదీల్లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లాకు చెందిన పోలీసు ఉద్యోగులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. వారు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలువగా.. ఆయన అభినందనలు తెలిపారు. బాంబ్ స్క్వాడ్స్ విభాగంలో రామయ్య రెండు గోల్డ్ మెడల్స్, అంజయ్య గోల్డ్ మెడల్, నగేష్ గోల్డ్ మెడల్, మహేష్ గోల్డ్, బ్రాంజ్ మెడల్, యాకయ్య గోల్డ్ మెడల్, వెంకటయ్య బ్రాంజ్ మెడల్ సాధించి చాంపియన్ షిప్ గెలుచుకున్నారు. ఎస్సై రమాదేవికి ఫోరెన్సిక్ మెడికల్ క్రైం ఫొటోగ్రఫీ విభాగంలో సిల్వర్ మెడల్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ విభాగంలో ఎస్సై అరుణ్ కుమార్ బ్రాంజ్ మెడల్, క్రైం ఇన్వెస్టిగేషన్ క్రిమినల్ విభాగంతోపాటుగా పరిశీలన పరీక్షలో టీ.శ్రీకాంత్ బ్రాంజ్, గోల్డ్ మెడల్ సాధించారు. కంప్యూటర్ అవగాహన విభాగంతో పాటుగా ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో ఈ.శ్రీకాంత్ గోల్డ్, బ్రాంజ్ మెడల్, నార్కోటిక్ డాగ్ విభాగంలో శివరాజ్ సిల్వర్ మెడల్, పోలీస్ పోర్ట్రైట్ విభాగంలో మధు బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు అనిల్, సోములు, సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టేళ్లకు భలే గిరాకీ..

- దసరా పండుగతో పెరిగిన గొర్రెలు, మేకల ధరలు
- కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్న ప్రజలు



మానుకోటలో గొర్రెపోతులు

మహబూబాబాద్ అర్బన్: దసరా పండుగను పురస్కరించుకుని జిల్లాలో పొట్టేళ్లు, గొర్రెలు, మేకలకు గిరాకీ పెరిగింది. ప్రైవేట్ కంపెనీలు, వాహన షోరూంలు, ఎలక్ట్రానిక్ యంత్రాలు, మోటార్లు, ఇతర షాపుల ఎదుట మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో పొట్టేళ్లకు డిమాండ్ పెరిగింది. జిల్లాలోని పలు సంతల్లో కొమ్ములు వడి తిరిగిన పొట్టేళ్లను భారీ సంఖ్యలో పెంపకందారులు విక్రయించేందుకు తీసుకొచ్చారు. గతేడాది కంటే ఈ సారి గొర్రె పోతులు, మేకల ధరలు రెట్టింపు స్థాయిలో పెరిగాయని కొనుగోలుదారులు వాపోతున్నారు. గొర్రెలు, మేకల వయస్సు, బరువును బట్టి ధరలు రూ. 10వేల నుంచి రూ.30వేల వరకు ఉన్నాయి. ధరలు విపరీతంగా పెరగడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తుతున్నారు.

నాటు కోళ్లకు..

దసరా పండుగకు నాటు కోళ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. కిలో కోడిని రూ.500 నుంచి రూ.700 వరకు విక్రయిస్తున్నారు. కాగా మార్కెట్‌లో కిలో మటన్ ధర రూ.900 నుంచి రూ.1,200 వరకు ఉండగా, చికెన్ ధర కిలో రూ.240 నుంచి రూ.260 వరకు ఉంది.

డీఈఓకు జాయినింగ్ రిపోర్ట్



విద్యాశాఖ అధికారులకు జాయినింగ్ రిపోర్ట్ అందజేస్తున్న ఉపాధ్యాయుడు

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు రెండోరోజు శుక్రవారం విద్యాశాఖ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. ఈమేరకు నియామక పత్రాలు, జాయినింగ్ రిపోర్ట్‌లను డీఈఓ రాజేశ్వర్, ఏఎస్‌సీ ఎం.సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 381పోస్టులకు 362 మంది జాయింగ్ రిపోర్ట్ అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఏసీజీఈ మందుల శ్రీరాములు, సూపరిండెంటెంట్ ఉమామహేశ్వర్, కవిత, కోఆర్డినేటర్లు ఆజాద్‌చంద్రశేఖర్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

- మంత్రి ధనసరి సీతక్క
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన



ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క, పక్కన కలెక్టర్, తదితరులు

ములుగు రూరల్: రాష్ట్రంలో భావితరాలకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలంలోని ఇంచర్ల శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రాతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే గురుకులంలో విద్యను అభ్యసించే విధంగా సకల వసతులతో రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. మొదటి విడతలోనే ములుగు నియోజకవర్గం ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్పొరేట్‌కు దీటుగా యూనివర్సిటీ స్థాయిలో రూ. 125 కోట్లతో గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు దోహదపడతాయని, 4 నుంచి 12వ తరగతి వరకు బోధన చేపడుతామన్నారు. గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పడమే తప్ప సొంత భవనాలు నిర్మించడంలో విఫలమైందన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాలను ఈ నెల 15 లేదా 16 తేదీల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రారంభిస్తారన్నారు. అలాగే ఐటీ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఐటీడీఏ పీఓ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగేందర్‌రావు, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, ఆర్ అండ్ బీ ఏఈ రాకేష్, జిల్లా బీసీ సంక్షేమాధికారి రవీందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలబడతాం..

ములుగు: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడే ప్రభుత్వమని మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. దసరా పండుగ సందర్భంగా నిరుపేదలకు అండగా ఉండాలని షెల్ ఇన్ఫోటెక్ సౌజన్యంతో కలెక్టర్ దివాకరతో కలిసి 20 రకాల సరుకులను శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 100 మందికి స్పెషల్ రేషన్ కిట్స్ అందించారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ రహీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సీతక్క

రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలోని ఔత్సాహికులకు రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు నిర్వహిస్తామని, ఈ పోటీల్లో విద్యార్థులతో పాటు యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొనాలని పేర్కొన్నారు. దీనిలో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఇటీవల కాలంలో తీసిన 3 ఫొటోలు, తక్కువ నిడివి 3 నిమిషాల షార్ట్ ఫిల్మ్‌ను అందజేయాలన్నారు. ఈ నెల 20వ తేదీలోపు జిల్లా పోలీసు కార్యాలయంలో షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, ఫొటోలను పోలీసు పీఆర్వోకు అందజేయాలన్నారు. మూఢ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవలు, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల స్వీకరణ, అనర్థాలు వంటి అంశాలకు సంబంధించిన ఫొటోలు, షార్ట్ ఫిల్మ్ వీడియోలను అందజేయాలన్నారు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు తీసిన ఫొటోలు, షార్ట్ ఫిల్మ్‌లను మాత్రమే పంపించాలని సూచించారు. వివరాలకు 77025 13469 నంబర్‌లో పీఆర్వోను సంప్రదించాలన్నారు.

వైద్యాధికారులు నిబద్ధతతో పని చేయాలి

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ రవీందర్‌నాయక్



మాట్లాడుతున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ బి.రవీందర్‌నాయక్

ఎంజీఎం: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ బి.రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలోని పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన ప్రజలకు అందుతున్న సేవలు, వివిధ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ సంవత్సరం నమోదైన డెంగీ, మలేరియా, ఇతర వ్యాధుల వివరాలు, జ్వర సర్వే, వైద్య శిబిరాల వివరాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈసందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫ్యామిలీ విజిట్ సమయంలో ప్రజలకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు. మాతా శిశు సంరక్షణ, ఎన్‌సీడీ, టీబీ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. ప్రోగ్రాం అధికారులు జిల్లాలో ఈ ఏడాది లక్ష్యాలను, సాధించిన ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కె.లలితాదేవి, అడిషనల్ డీఎంహెచ్ఓ టి.మదన్మోహన్‌రావు, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, పీఓఎంహెచ్ఎన్ డాక్టర్ నాగరాజు, వైద్యాధికారి పి.హరిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు



అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

విద్యారణ్యపురి: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో తాను లేవనెత్తానని, మరోసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికల బరిలో ఉండబోతున్నానని ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. హనుమకొండలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతల కల్పనకు కృషిచేసినట్లు చెప్పారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టైంటేబుల్ మార్పు, కేర్‌టేకర్ల నియామకం, కేజీబీవీ సిబ్బంది రెగ్యులరైజేషన్, కనీస వేతనాలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల పదోన్నతులు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టుల మంజూరి కోసం కృషి చేస్తానన్నారు. తాను ఏపార్టీకి కూడా తొత్తుగా వ్యవహరించబోనని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థిగా పోటీచేయబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి సో మశేఖర్, రంజిత్‌కుమార్, మల్లారెడ్డి, పెండెం రాజు, కుమార్, కిరణ్‌కుమార్, సుజన్ ప్రసాద్‌రావు, మురళీకృశణ, చంద్రశేఖర్‌రావు, వాసుదేవరెడ్డి, దామోదర్, మల్లిక్ పాల్గొన్నారు.

నర్సిరెడ్డికి వివిధసంఘాల మద్దతు

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలికి ఉపాధ్యాయ, అధ్యాపకసంఘాల మద్దతుతో టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తిరిగి పోటీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి వెల్లడించారు. శుక్రవారం హనుమకొండలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో వివిధ సంఘాల బాధ్యులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలియజేశారు. సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టి, సురేశ్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ బాధ్యులు ఆస్నాల శ్రీనివాస్, కొండయ్య, మహేశ్, సంజీవయ్య, విజయ్‌మోహన్, హరగోపాల్, రాజిరెడ్డి, రవీందర్, సుధాకర్, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి



హుస్సేన్ మృతదేహం

ఖిలా వరంగల్: పడమరకోట ఎస్సీ వాడకు చెందిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ శివనగర్‌లోని భూపేష్‌నగర్ చెందిన ఎండీ హుస్సేన్(32) ఖిలా వరంగల్ పడమరకోటకు చెందిన మంద సంధ్యారాణిని 12 ఏళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకుని.. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం రాత్రి కుటుంబ సభ్యులు సద్దుల బతుకమ్మ ఆడుకునేందుకు వెళ్లగా హుస్సేన్ తన స్నేహితుడైన పడమరకోట పద్మశాలి వీధికి చెందిన గూడూరు శివ వద్దకు వెళ్లాడు. రాత్రి 10గంటల సమయాన హుస్సేన్ సొమ్మసిల్లిపడిపోయి ఉన్నాడని గూడూరు శివ హేస్సేన్ భార్యకు సమాచారం ఇచ్చాడు. సంధ్యారాణి, శివ కలిసి అతడి ఆటోలోనే హుస్సేన్‌ను ఇంటికి తీసుకొస్తారు. కానీ అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్నేహితుడిపై అనుమానం ఉందని మృతుడి భార్య, బంధువులు ఆరోపించారు. మృతుడి భార్య సంధ్యారాణి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.











16 నుంచి మణుగూరు బెల్గావి రైలు ప్రారంభం



దోర్నకల్: బెల్గావి మణుగూరు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 నుంచి పునఃప్రారంభం కానుంది. పండుగ సమయాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సుమారు నాలుగు నెలల క్రితం రద్దయిన ఈ ఎక్స్‌ప్రెస్‌ను 16వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు నపడనున్నారు. వారానికి నాలుగు రోజులు నడిచే ఈ రైలు బెల్గావి నుంచి మణుగూరుకు(07335) ఆది, సోమ, బుధ, గురువారాల్లో, మణుగూరు నుంచి బెల్గావి(07336) ఆది, బుధ, గురు, శనివారాల్లో నడవనుంది. బెల్గావి రైలు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ తాము ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన జీఎం అరుణ్‌కుమార్‌ను కలిసి రైలును పునరుద్ధరించేందుకు కృషి చేశారని డీఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు మైనుపాషా తెలిపారు.

క్రీడాకారిణికి ఆర్థిక సాయం


చెక్కు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

పలిమెల : అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మండల కేంద్రానికి కావేరి జ్యోతికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రూ.1.19 లక్షల చెక్కును కావేరి జ్యోతికి అందజేశారు. ఈ నెల 4వ తేదీన సాక్షిలో ప్రచురితమైన 'కాలు కోల్పోయినా.. కఠోర సాధనతో ముందుకు' అనే శీర్షకన ప్రచురితమైన కథనానికి స్పందనగా రాష్ట్ర ప్రభుత్వం కావేరి జ్యోతికి ఆర్థిక సాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కావేరి జ్యోతి, తల్లిదండ్రులు కావేరి బుచ్చయ్య– లక్ష్మి దంపతులు మంత్రి శ్రీధర్‌బాబు, సాక్షి దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

TO-LET

■ **WGL,** కరీమాబాద్, బొమ్మలగుడి దగ్గర మెయిన్ రోడ్ గ్రౌండ్ ఫ్లోర్ డీలక్స్ రూమ్స్ **2 BHK** కిరాయికి ఇవ్వబడును. గోశాల ప్రక్కన. సంప్ర: 9848696291 [W-1237317]

PLOT FOR SALE

■ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్, అన్ని వసతులతో. Ph: 8106340199 [HA-14723]

SERVICES

CHANGE OF NAME

■ **I, CHARISHMA, D/o. MOHAMMED** ANKOOS AHMED (Old Name), R/o. H.No. 2-7-115, Bhavani Nagar, NGO's Colony, Hanumakonda District, Telangana State 506001, India. I have changed my name as MD. CHARISHMA, D/o. Mohammed Ankoos Ahmed (New Name) for all future purposes. [W-1237322]

గొర్రె / గొర్రె పోతులు అమ్మకం

■ దేశవాలి గొర్రెపోతులు & గొర్రెలు కాపరిచే పెంచబడినవి అమ్మకమునకు కలవు. గొర్రె పోతు లైవ్ 1కెజి. 460/-, గొర్రె (ఆడది) లైవ్ 1కెజి 400/- బ్రాహ్మణ్‌పూర్, దామెర మం॥ సంప్ర. 9030241156, 9121604262 [M-12175]

WANTED

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Ph: 8977639662, 8977639663. [H-796283]

■ **Wanted Civil Engineer's Male** Only + Marketing Executives for Sai Manikanta Reddy Mix Concrete Diploma/B.Tech, Civil with 2 years Experience Drop your Resume on Whatsapp No's 7670956668, 7330871166, 8555890439, 9849277408. [WA-14711]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన రూ॥ 260/- అదనపు లైను రూ॥ 60/- మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ	9010144453
వరంగల్	9705748198
నర్సంపేట	9553955722
జనగామ	9951602871
మహబూబాబాద్	9010144453
పరకాల	9010299096
జయశంకర్ భూపాలపల్లి	9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు గార్లలో జాతీయజెండా ఆవిష్కరణ

● దసరా రోజున జెండా ఆవిష్కరణ ఇక్కడ ప్రత్యేకత

● నైజాం కాలం నుంచి కొనసాగుతున్న ఆనవాయితీ

గార్ల: జాతీయతా భావాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటూ అందుకు చిహ్నంగా దసరా పండుగ రోజు మానుకోట జిల్లా గార్ల మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిన అనంతరం గార్ల మున్సిపాలిటీకి చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ నేత మాటేడి కిషన్‌రావు దసరా పండుగ రోజు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. దీంతో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య ఘర్షణలు జరిగాయి. గార్ల మున్సిపాలిటీ కమ్యూనిస్టు పార్టీ కౌన్సిలర్లు హైకోర్టును ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దేశభక్తికి చిహ్నంగా పార్టీలకు అతీతంగా దసరా రోజు జాతీయ జెండాను ఎగురవెయ్యాలని తీర్పు ఇచ్చింది. దీంతో 1958లో నాటి మున్సిపల్ చైర్మన్ మాటేడి కిషన్‌రావు జాతీయజెండాను ఎగురవేశారు. నాటినుంచి దసరా రోజు జాతీయజెండాను గార్ల వీధుల్లో మేళతాళాలతో పంచాయతీ పాలకవర్గం, స్థానిక ప్రముఖులతో కలిసి ఊరేగించి మసీదు సెంటర్లోని గద్దెపై సర్పంచ్ జాతీయజెండాను ఎగురవేస్తారు. ఈ ఏడాది సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గార్ల మేజర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ మంగమ్మ నేడు జాతీయజెండా ఆవిష్కరిస్తారని పంచాయతీ కార్యదర్శి కిషన్ వెల్లడించారు.

